## ఆక్రమిత చెరువులపై సర్వే నిర్వహించాలి

### బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్



కొత్తగూడెం, సెప్టెంబరు13(కెరటం ప్రతినిధి)

ఆక్రమిత చెరువులపై సర్వే నిర్వహించాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో జిల్లా కేంద్రానికి చుట్టూ ఉన్న గ్రామాల పరిదిలో చెరువులు ఆక్రమణలకు గురయ్యాయని ఎక్కడికక్కడ బాహుళ అంతస్తులు భవనాలు నిర్మించారని ఫుల్ ట్యాంక్ లెవల్,బఫర్ జోన్ లలో విచ్చలవిడిగా ఆక్రమణలు చేసి నిర్మాణాలు చేపట్టారని, కొంతమంది రాజకీయ నాయకులు డబ్బున్న స్వార్థపరులు చెరువులను ఆక్రమించుకొని ఇల్లులు కట్టుకోవడం,బాహుళ అంతస్తుల భవనాలు నిర్మించడం లేకపోతే అస్థలలను ఆక్రమించి రియల్ ఎస్టేట్ వెంచర్లు వేసి అమ్ముకోవడం ఏదైతే చేస్తున్నారో ఇది క్షమించరాని నేరమని ఇవాళ ప్రకృతి వైపరీత్యం కంటే కూడా ఇలాంటి ఆక్రమణదారులు చేస్తున్న తప్పుడు చర్యల వల్ల తీరని నష్టం జరుగుతుందన్నారు. చంచుపల్లి, లక్ష్మీదేవిపల్లి, సుజాతనగర్, పాల్వంచ పట్టణ,మండలాల్లో జరిగిన ఆక్రమణలపై ఇరిగేషన్, అగ్రికల్చర్, రెవిన్యూ, మునిసిపల్ అధికారులతో బృందాలను ఏర్పాటు చేసి ఆక్రమణలకు గురైన చెరువులపై సర్వే నిర్వహించాలని డిమాండ్ చేశారు. 10రోజుల క్రితం మహబూబాబాద్ లో ముఖ్యమంత్రి అన్ని జిల్లా అధికారులకు చెరువులకు సంబంధించిన వివరాలు సేకరించి ఫుల్ ట్యాంక్ లెవల్,బఫర్ జోన్ లెవల్, అదేవిదంగా కాలువలు,నాళాలు ఏవైతే ఆక్రమించుకున్నారో వాటాన్నిటిని తొలగించే కార్యక్రమం నిర్వహించాలని స్వయంగా ఆదేశాలు చేసినా నేటికీ జిల్లాలో ఆ విధంగా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. తక్షణమే జిల్లా అధికారులు స్పందించి ఆక్రమణలకు గురైన చెరువుల జాబితాలను సిద్ధం చేయాలని డిమాండ్ చేశారు.

## ఏచూరికి న్యాయవాదుల సంతాపం



కొత్తగూడెం, సెప్టెంబరు13(కెరటం ప్రతినిధి)

భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) జాతీయ ప్రధాన కార్యదర్శి, తెలుగు బిడ్డ అయిన కామ్రేడ్ సీతారాం ఏచూరి మృతికి బార్ అసోసియేషన్ హాలులో న్యాయవాదులు సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి రమేష్ కుమార్ మక్కడ్ మాట్లాడుతూ ఏమర్జెన్సీ కాలంలో విద్యార్థి ఉద్యమ నాయకునిగా ఏచూరి అరెస్టయ్యారని, ఆ తరువాత సి.పి.ఎం. నేతగా ఎదిగి పార్టీలో అంతర్జాతీయ వ్యవహారాల బాధ్యత నిర్వర్తించారని, ఉత్తమ పార్లమెంటేరియన్ గా ప్రశంసలు పొందారని, పార్టీలకు అతీతంగా ఆయన అభిమానులను సంపాయించుకున్నారని కొనియాడారు. ఇందిరా గాంధీ నియంతృత్వానికి వ్యతిరేకంగా పోరాడిన ఏచూరి, మారిన పరిస్థితుల్లో. బి.జె.పి. ని నిలువరించటానికి యు.పి.ఏ. ఏర్పాటులో సోనియా గాంధీతో ఆ తరువాత ఇండియా కూటమిలో రాహుల్ గాంధీతో కలిసి పని చేశారని ఆయన మూడు తరాలకు ప్రతినిధి అని అన్నారు.

తొలుత ఏచూరి మృతికి సంతాప సూచకంగా 2 నిముషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు తోట మల్లేశ్వర రావు, కోశాధికారి అరకల కరుణాకర్, క్రీడా సాంస్కృతిక కార్యదర్శి దూదిపాల రవి కుమార్, ఐలూ బాధ్యులు జె.శివరాం ప్రసాద్, గడిదేసి కాంతయ్య, కె.పుల్లయ్య, సీనియర్ న్యాయవాదులు వై.బాబురావు, వి.వి. సుధాకర్ రావు, వి.పురుషుత్తం రావు, ఆర్. విజయ్ కుమార్, జీ. వి.కె. మనోహర్, ఏ.రాం ప్రసాద రావు , జె. గోపి కృష్ణ, దుంద్ర రమేష్, జి. రామ్మూర్తి, అడపాల మహాలక్ష్మి, న్యాయవాదులు మునిగడప వెంకన్న, కె. మురళీధర్, కె. శ్రీధర్, డి. రాజేందర్, నన్నెబొయిన రాంబాబు, మురళి కృష్ణ, శేషావతారం, బి. మంగిలాల్, మల్లెల ఉషారాణి, రావిలాల రామారావు తదితరులు పాల్గొన్నారు.

# మాస్కో ఇంటర్నేషనల్ ఫిల్మ్ వీక్ లో భారతీయ సినిమాలకు పెద్దపీట



హైదరాబాద్, సెప్టెంబర్13(కెరటం ప్రతినిధి)

రష్యా రాజధాని మాస్కోలో ఇటీవల నిర్వహించిన మొట్టమొదటి మాస్కో ఇంటర్నేషనల్ ఫిల్మ్ వీక్ (ఎంఐఎఫ్డబ్ల్యు)లో భారతీయ సినిమాలకు పెద్దపీట వేశారు. ప్రేక్షకులను విశేషంగా అలరించిన కిరణ్ రావు 'లాపాట లేడీస్' ప్రదర్శనతో ఈ ఉత్సవం ఆరంభమైంది. ఈ సంవత్సరం ఎడిషన్ భారతీయ థీమ్‌ను కలిగి ఉంది. ఈ ఫిల్మ్ వీక్లో వివిధ దేశాల చిత్రాలను ప్రదర్శించారు. వీటిలో భారతీయ సినిమాలు ప్రత్యేక స్థానం సంపాదించాయి. ఈ ఈవెంట్‌కు ఒక కళను తెచ్చాయి. ఈ కార్యక్రమానికి భారతదేశం, చైనా, టర్కీ, ఉజ్బెకిస్తాన్ తదితర దేశాలకు చెందిన ప్రముఖ అధికారులు ప్లీనరీ సెషన్‌నలకు హాజరయ్యారు. విశిష్ట అతిథులలో మాస్కో ప్రభుత్వ మంత్రి, మాస్కో నగర సాంస్కృతిక శాఖ అధిపతి అలెక్సీ ఫర్సిన్, మహారాష్ట్ర ప్రభుత్వ అదనపు ప్రధాన కార్యదర్శి వికాస్ ఖర్గే కూడా ఉన్నారు. ఈ ఫిల్మ్ వీక్లో నలబై పైగా దేశాల నుంచి డెబ్బై పైగా సినిమాలు ప్రదర్శించారు. ఆరు లక్షలకు పైగా ప్రేక్షకులు వీక్షించారు. ఈ ఈవెంట్ అంతర్జాతీయ సినిమాలకు మాస్కో ఒక ప్రధాన వేదికగా నిలిచింది.

ఈ ఈవెంట్ మొదటి రోజు భారతీయ క్రీడా నాటకం ఫీల్డ్, ఇరానియన్ ఫిలాసఫికల్ మిస్టికల్ డ్రామా అల్జీమర్ దేశవ్యాప్త ప్రీమియర్‌లతో సహా అంతర్జాతీయ దేశీయ చిత్రాల ప్రదర్శనలు నిర్వహించాయి. ప్రఖ్యాత నటీనటుల మాస్టర్ క్లాస్‌లు, వీడియో పరిచయాలు, చిత్రనిర్మాణ కళపై ఉపన్యాసాలు అందించారు. ఈ ఈవెంట్ రెండో రోజు ఫోకస్ పూర్తిగా ఇండియన్ సినిమాలపైనే ఉంది. రష్యన్ కళాకారులు బాలీవుడ్ పాటలకు ప్రదర్శన ఇచ్చారు. భారతీయ వంటకాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ప్రేక్షకులకు భారతీయ సాంస్కృతిక అనుభూతిని అందించాయి. బాలీవుడ్ సంగీతం నేపథ్యంలో ప్లే చేయబడింది. స్వప్న దత్, ప్రియాంక, దిల్ రాజు సహా ప్రముఖ నిర్మాతలు భారతీయ ప్రతినిధి బృందానికి ప్రాతినిధ్యం వహించారు. భారతీయ చలన చిత్రాలు 'లాపాటా లేడీస్', కల్కి ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ ఉత్సవంలో ఈ రెండు చిత్రాలు హైలైట్‌గా నిలిచాయి. విశేషమైన కథా కథనం, సాంస్కృతిక స్పర్శ రష్యన్ ప్రేక్షకులను ఆకర్షించాయి. భారతీయ సంప్రదాయాలు ఎంతగా ఉన్నా.. ఈ చలన చిత్రాలు ప్రపంచ ప్రేక్షకులతో కనెక్ట్ అయ్యాయి. ఈ ఈవెంట్ 'లాపాటా లేడీస్' రష్యన్ ప్రీమియర్‌గా గుర్తించబడింది. ఇది స్థానిక, అంతర్జాతీయ విమర్శకుల నుంచి ప్రశంసలు అందుకుంది.

ఈ సందర్భంగా మాస్కో ప్రభుత్వ మంత్రి, మాస్కో నగరం సాంస్కృతిక శాఖ అధిపతి అలెక్సీ ఫర్సిన్ మాట్లాడుతూ ఈ ఫిల్మ్ వీక్ మా అంచనాలను మించి పోయిందన్నారు. అంతర్జాతీయ సినిమా వేదికపై మాస్కోను ఒక ముఖ్యమైన నగరంగా నిలిపిందని తెలిపారు. ఫిబ్రవరిలో ముగ్గురు బాలీవుడ్ నిర్మాతలను మాస్కోకు ఆహ్వానించిందన్నారు. అంతర్జాతీయ సహకారాన్ని చర్చించామన్నారు. బాలీవుడ్ నిర్మాతలు మాస్కోలో సినిమా చిత్రీకరణకు తమ ఆసక్తిని వ్యక్తం చేశారన్నారు. కేవలం రెండు నెలల వ్యవధిలో నగరం నడిబొడ్డున యాక్షన్ బ్లాక్ బస్టర్‌ను చిత్రీకరించడానికి బాలీవుడ్ సిబ్బంది వచ్చారన్నారు. విక్రమ్ నటించిన ఈ చిత్రానికి సంబంధించిన ట్రైలర్‌ను ఇప్పటికే చూశానన్నారు. ఈ అద్భుతమైన చిత్రాన్ని భారతీయ, రష్యన్ ప్రేక్షకులు ఆదరిస్తారని తెలిపారు. ఈ ఈవెంట్ కోసం మాస్కోలో వందకు పైగా వేదికలను ఉపయోగించారు. ప్రతిరోజూ 200 పైగా ప్రత్యేక ఈవెంట్‌లు నిర్వహించారు. చలనచిత్ర ప్రదర్శనలు, సృజనాత్మక వర్క్‌షాప్‌లు, మాస్టర్ క్లాస్‌లు, పరిశ్రమ నెట్‌వర్కింగ్ అవకాశాలను చలనచిత్ర ఔత్సాహికుల విభిన్న ప్రేక్షకులకు అందించబడింది. నగరం అంతా మొత్తం 1,450 ఈవెంట్‌లు జరిగాయి. ఇది రష్యన్, భారతీయ సినిమాలకు మైలురాయిగా నిలిచింది.

## ఘనంగా సామూహిక కుంకుమార్చన



కొత్తగూడెం, సెప్టెంబరు13(కెరటం ప్రతినిధి)

గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని 35 వార్డ్ లో వార్డు కౌన్సిలర్ బండారి యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణపతి మండపంలో శుక్రవారం గణపతికి విశేష పూజలు, సామూహిక కుంకుమార్చన నిర్వహించారు. కుంకుమార్చనకు చిత్తశుద్ధితో నిర్వహించడం వల్ల తమ కోరికలు నెరవేరుతాయాని వారి శ్రేయస్సు మంచి ఆరోగ్యం విజయం మరియు ఆనందం చేకూరుతాయని విశ్వాసం. అది దేవుడు గణపతి ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని బండారి కోరారు. ఈ కార్యక్రమంలో మహిళలు,భక్తులు పాల్గొనేని తీర్థ, ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ రుక్మాంగదర్ బండారి, రజనీకాంత్, రాజు, తిరుపతి, రూప, సృజన, స్రవంతి,సంధ్య, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

# ఖబర్దార్ కాంగ్రెస్ గుండాల్లారా...

- అరెస్టులకు అధిరేది లేదు బెదిరేదిలేదు
- బిఆర్ఎస్ పార్టీకి ఉద్యమాలు కొత్త కాదు
- అడిగితే కేసులు.. నిలదీస్తే దాడులు.. ఆందోళనకు దిగితే అరెస్టులు..
- ఇప్పుడు తెలంగాణలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలన విధానం...
- బిఆర్ఎస్ ఎమ్మెల్యే ఇంటిపై దాడి హేయమైన చర్య
- మాజీ మంత్రి వనమా వెంకటేశ్వర రావు
- ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఇంటి పై దాడి, మాజీమంత్రి హరీష్ రావు అక్రమ అరెస్టు పై భగ్గుమన్న కొత్తగూడెం బిఆర్ఎస్ శ్రేణులు..



కొత్తగూడెం, సెప్టెంబరు13(కెరటం ప్రతినిధి)

టిఆర్ఎస్ పార్టీకి ఉద్యమాలు కొత్త కాదని, అక్రమ అరెస్టులతో రాష్ట్రంలో భయానక వాతావరణం కాంగ్రెస్ పార్టీ సృష్టిస్తుందని, కాంగ్రెస్ గుండాలు టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఇంటిపై దాడి చేయడం హేయమైన చర్య అని, ఘటనపై ఫిర్యాదు చేయడానికి వెళ్లిన మాజీ మంత్రి హరీష్ రావు టిఆర్ఎస్ ఎమ్మెల్యేలపై పోలీసుల తీరును మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు ఖండించారు. బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఇంటి పై దాడిని, సిద్దిపేట ఎమ్మెల్యే మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు అక్రమ అరెస్టు నిరసిస్తూ శుక్రవారం టిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా వనమా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ... ఒక ఎమ్మెల్యే ఇంటి పైనే దాడికి దిగబడే అంత అధికారం ఎవరిచ్చారని, ఎమ్మెల్యేలకే రక్షణ లేకపోతే ఇక సామాన్య ప్రజల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. ఎవరి దోపిడీ వద్దని తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ తన ప్రాణాలు పణంగా పెట్టి స్వరాష్ట్రం తెచ్చుకున్నామో వాళ్లే మన మీద తిరిగి మరల గుండా గిరి, తెలంగాణ మీద పట్టపగలే గుండాల స్వైర విహారం జరుగుతుందని అన్నారు.

ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ ఉద్దేశపూర్వకంగానే తన అనుచరులతో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి మీద పక్కా వ్యూహం ప్రకారమే దాడి చేపించారని అన్నారు. ఒక ఎమ్మెల్యే ఇంటి పైనే దాడికి పోలీసుల సమక్షంలోనే తెగబడేంత అధికారం ఎవరిచ్చారు అని, అడిగితే కేసులు నిలదీస్తే దాడులు ఆందోళనకు దిగితే అరెస్టులు ఇది ఇప్పుడు తెలంగాణలో ఉండే ప్రభుత్వ ప్రజాపాలన విధానమని అన్నారు. ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సవాల్ కాంగ్రెస్ పెద్దలకు ఆగ్రహం తెప్పించిందని అన్నారు. రాజకీయ విమర్శలే తప్ప రాజకీయ దాడుల సంస్కృతి లేని తెలంగాణ రాష్ట్రంలో నేడు సాక్షాత్ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఇంటి మీదకి రౌడీలను కాంగ్రెస్ కార్యకర్తల నేపంతో తీసుకువచ్చి భౌతిక దాడులకు పాల్పడడం, మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావుతో పాటు బిఆర్ఎస్ ముఖ్య నేతలను అక్రమ అరెస్టులు, అక్రమ నిర్బంధనం చూస్తుంటే నాటి సీమాంధ్ర పాలనను గుర్తుచేస్తుంది అని అన్నారు. దాడులను ఆపి ప్రజాస్వామ్యాన్ని ప్రజలను కాపాడాల్సిన పోలీసులు రక్షణ కల్పించకపోగా దాడికి వచ్చిన గుండాలకు మద్దతుగా ప్రేక్షక పాత్ర వహించడం అన్ని చూస్తుంటే ఇదంతా పక్కా పథకం ప్రకారమే జరిగిందని, రాష్ట్రంలో రౌడీ మూకలు కాంగ్రెస్ పార్టీ కనుసన్నల్లోనే పనిచేస్తున్నాయని రాష్ట్రంలో ఏ మూల చూసినా ఎక్కడ చూసినా ప్రతిపక్ష పార్టీ మా టిఆర్ఎస్ పార్టీ నాయకులను కార్యకర్తలను టార్గెట్గా చేసుకొని హింసలకు దాడులకు నిర్బంధాలకు అక్రమ అరెస్టులను చేస్తున్నారని ఇదంతా ప్రజలు గమనిస్తున్నారని ప్రభుత్వం ఏర్పడ్డ ఒక సంవత్సరం పూర్తి కాకముందే ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత మూటగట్టుకున్న ఏకైక ప్రభుత్వం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వమని అన్నారు. ప్రజాస్వామ్య పద్ధతిలో శాంతియుత పోరాటాలు చేస్తామని ప్రజలకు వాస్తవ పరిస్థితులు అర్థం అయ్యాయని అన్నారు. ప్రజా పాలన అంటే నిర్బంధాలు అక్రమ అరెస్టులా...?? అని ప్రశ్నించారు. ప్రజా పాలన చేతకాని ఇది ఒక నిర్బంధాల ప్రభుత్వమని అన్నారు. ప్రశ్నించే గొంతులను అణిచివేస్తే ఉవ్వెత్తిన ఉద్యమ కెరటంలా ఎగిసిపడతామే తప్ప తమకు ఉద్యమాలు కొత్త కాదని, తమ పార్టీ ఉద్యమాల పార్టీ అని మరోసారి ఉద్యమ స్ఫూర్తిని గుర్తు చేసిన రేవంత్ కి ధన్యవాదాలు తెలియజేశారు. ప్రజాస్వామ్యంలో ఒక ప్రజా ప్రతినిధికే రక్షణ లేకపోతే ఒక సామాన్య ప్రజల పరిస్థితి ఏమిటని అన్నారు.

ఈ కార్యక్రమంలో కొత్తగూడెం మున్సిపల్ చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మి, వైస్ చైర్మన్ దామోదర్, కౌన్సిలర్లు రుక్మేందర్ బండారి, ప్రసాద్, వేణు, మాజీ ఎంపీపీ భూక్య సోన, మాజీ ఎంపిటీసి కొల్లు పద్మ, బిఆర్ఎస్ నాయకులు కొట్టి వెంకటేశ్వర రావు, బత్తుల వీరయ్య, మంతపురి రాజు గౌడ్, అన్వర్ పాషా, వినోద్ తదితరులు పాల్గొన్నారు.




## బీఆర్ఎస్ నాయకుల అక్రమ అరెస్ట్ లను ఖండించిన బండారి

కొత్తగూడెం, సెప్టెంబరు13(కెరటం ప్రతినిధి)

బీఆర్ఎస్ హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఇంటి పై కాంగ్రెస్ గుండాలు దాడి చేయడం హేయమైన చర్య అని కొత్తగూడెం మున్సిపాలిటీ 35 వ వార్డు కౌన్సిలర్ రుక్మేందర్ బండారి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజాపాలన ముసుగులో నియంత పాలన నడుస్తుంది అని దుయ్యబట్టారు. ఎమ్మెల్యే ఇంటి పై దాడి చేసిన వారిని అరెస్ట్ చేయాలని సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ కు వెళ్లిన హరీష్ రావుపై, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై పోలీసులు చూపిన పాశవిక తీరును తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. పార్టీ పిలుపు మేరకు హైదరాబాద్ వెళ్తున్న మా బీఆర్ఎస్ కార్యకర్తలను అక్రమంగా అరెస్ట్ చేయడం మంచిది కాదని, కాంగ్రెస్ ప్రభుత్వ నియంత వైఖరి మారాలని డిమాండ్ చేశారు. ఈ అక్రమ అరెస్టులు, నిర్బంధాలు బీఆర్ఎస్ పార్టీకి కొత్త కాదని, మీరెంత అణిచివేయాలని చూసినా ఉప్పెనలా లేస్తామని, కాంగ్రెస్ దుర్మార్గాలను, మోసాలను ప్రజా క్షేత్రంలో ఎండగడతాం అని బండారి రుక్మేందర్ పేర్కొన్నారు.



## కార్నియా మార్పిడులలో ప్రపంచానికి దారిచూపిన ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ

**ప్రపంచంలోనే అత్యధికంగా 50,000 పైగా కార్నియా మార్పిడులు**



హైదరాబాద్, సెప్టెంబర్13(కెరటం ప్రతినిధి)

ప్రపంచంలో ఏ సంస్థ కూడా ఎన్నడూ సాధించని విధంగా అత్యధిక కార్నియా మార్పిడులు చేసిన విశిష్టతను ఎల్ వి ప్రసాద్ లోని శాంతిలాల్ సంఘ్వీ కార్నియా ఇన్స్టిట్యూట్ సాధించింది. 1987లో స్థాపించినప్పటి నుంచి ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ 50,000కు పైగా కార్నియా మార్పిడులు చేసింది. శ్రద్ధా పూరితమైన మా వైద్యుల, విస్తారిత బృందం, ప్రపంచవ్యాప్తంగా తమ నిధులు, సమయం, ప్రతిభను ఉదారంగా వెచ్చించే మా మద్దతుదారులు మాపై ఉంచిన విశ్వాసంవలన ఈ బృహత్తరమైన విజయం సాధ్యమయింది. ఇదంతా తమ శోక సమయంలో కార్నియా దాతల కుటుంబాలు చూపిన ఉదారతవలన మాత్రమే సంభవమయింది.

ఎల్విపిఇఐలో రూపొందించబడిన అత్యుత్తమ కేంద్రాలలో మొట్ట మొదటిది శాంతిలాల్ సంఘ్వి కార్నియా ఇన్స్టిట్యూట్ (ఎస్ఎస్సిఐ). ఒక ప్రపంచ వనరుల కేంద్రంగా ఆశించబడిన ఈ కేంద్రం ప్రపంచంలోని కార్నియా వైకల్యం మరియు అంధత్వ కారణాలు మరియు రూపాలన్నిటినీ ప్రభావితం చెయ్యడానికి పనిచేస్తుంది. ఇది ప్రపంచవ్యాప్తంగా కార్నియా సంరక్షణా సౌకర్యాల సామర్థ్య నిర్మాణం మరియు అభివృద్ధికై ఒక పెద్ద వనరు. ఇది ప్రపంచంలోనే అతి పెద్ద కార్నియా సేవలలో ఒక దానిని నిర్వహిస్తున్నది, సంరక్షణ నాణ్యత మరియు అందుబాటుకు గణనీయమైన సహకారాన్ని అందిస్తున్నది, అధిక నాణ్యత గల శిక్షణ కార్యక్రమాలు మరియు పరిశోధనలో అగ్రగామిగా ఉంది. ఈ లక్ష్యం అనుసరణలో ఎల్విపిఇఐ డాక్టర్లు, శాస్త్రవేత్తలు నేత్ర పరిశోధనలో అత్యాధునికీకరణ దిశలో కృషి చేస్తున్నారు. తన ఐదు-శ్రేణి "నేత్ర ఆరోగ్య పిరమిడ్" నమూనాద్వారా, సంస్థ ఇప్పటివరకూ 3 కోట్ల 89 లక్షలకు పైగా ప్రజలకు సేవ చేసింది. అవసరమైన సంరక్షణ క్లిష్టతతో సంబంధం లేకుండా అందులో 50% పూర్తిగా ఉచితం. మరింత సమాచారానికి సంస్థ వెబ్సైట్ www.lvpei.org ని సందర్శించండి.

## వినాయక మండపాలను సందర్శించిన ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్



కొత్తగూడెం, సెప్టెంబరు13(కెరటం ప్రతినిధి)

కార్మిక ప్రాంతమైన రుద్రంపూర్, ధన్బాద్ ,రామవరంలో ఏర్పాటు చేసిన పలు వినాయక మండపాలను ఐఎన్టియూసి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ కాంగ్రెస్ పార్టీ, ఐఎన్టియూసి నాయకులతో పాటు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ మాట్లాడుతూ వినాయక నవరాత్రులు పిల్లలు, పెద్దలు కుల మతాలకు అతీతంగా ఎంతో ఉత్సాహంగా ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో జానీపాషా, మల్లరపు కొమరయ్య, జెట్టిమోహన్, హరిసింగ్, శ్రీనివాస్ నాయక్, మదు మోహన్, దొమ్మేటి నాగేశ్వరరావు, శ్రీదేవి బాబు దంపతులు, కుమార్, శ్రీనివాస్, మంతల నరసింహారావు, నరసరావు, బి. నరసింహారావు, డి.వెంకటేశ్వర్లు, రామకృష్ణ, బాలాజీ పోశం శ్రీనివాస్ సకినాల సమ్మయ్య మోహన్ రెడ్డి భరత్ సిహెచ్ కుమార్ భాను కమల్, శంకర్ ఆలయ కమిటీ మెంబర్స్ అందరూ పాల్గొన్నారు.



## మహిళల భద్రతే ప్రధాన లక్ష్యం

- జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్
- షీ టీమ్స్, ఏహెచ్టియూ కార్యాలయాలు ప్రారంభం

కొత్తగూడెం, సెప్టెంబరు13(కెరటం ప్రతినిధి)

మహిళలలపై జరుగుతున్న నేరాలను అడ్డుకొని వారికి న్యాయం చేయడానికి వీలుగా ప్రత్యేకంగా తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ తరపున ఏర్పాటు చేసిన టిజిడబ్ల్యూఎస్డబ్ల్యూ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేకమైన విభాగమే షీ టీమ్స్ అని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ తెలిపారు. ఈ రోజు కొత్తగూడెం పట్టణంలోని పాత చుంచుపల్లి పోలీస్ స్టేషన్ భవనంలోకి మార్చిన షీ టీమ్స్, ఏహెచ్టియూ కార్యాలయాలను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ప్రారంభించారు. మహిళలపై లైంగిక వేధింపులు, ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, బ్లాక్మెయిలింగ్, ఇతర ఇబ్బందులు ఎదుర్కొనే మహిళలు జిల్లా షీ టీమ్స్ ను నేరుగా సంప్రదించవచ్చని తెలిపారు. జిల్లా షీ టీమ్స్ ఫోన్ నంబరు 8712682131 కి ఫోన్ చేసి తమ సమస్యని తెలియజేసుకోవచ్చని అన్నారు.ఫిర్యాదు చేసిన వారి వివరాలు పూర్తిగా గొప్యంగా ఉంచబడతాయని అన్నారు. ఫిర్యాదు అందుకున్న వెంటనే నేరస్తుడిని షీ టీం కార్యాలయానికి కి పిలిచి వారి తల్లీదండ్రుల సమక్షంలో కౌన్సెలింగ్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.పరిస్థితిని బట్టి నిందితుడిపై కేసు నమోదు చేయడం జరుగుతుందన్నారు. బాలికలకు,మహిళలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా నిర్భయంగా షీ టీమ్ ను సంప్రదించాలని తెలియజేసారు.జనాలు రద్దీగా ఉండే ప్రదేశాలలో, రైల్వేస్టేషన్, బస్టాండ్లు, కళాశాలల వద్ద షీ టీమ్స్ సభ్యులు నిరంతరం సంచరిస్తూ ఆకతాయిల ఆగడాలను నిరోధించడం జరుగుతుందని అన్నారు.

ఏహెచ్టియూ మానవ అక్రమ రవాణాను నివారించడానికి ఏర్పాటు చేసిన ప్రత్యేక విభాగం. మానవ అక్రమ రవాణా చేసి వారి అవయవాలను విక్రయించడం, వారితో వెట్టిచాకిరీ చేయించడం, వ్యభిచారంలోకి లాగడం, బాల్య వివాహాలు చేయడం లాంటివి జరగకుండా జిల్లాలో ఏహెచ్టియూ పని చేస్తుందని తెలిపారు. ఇటువంటి నేరాలు జరగకుండా ఉండడానికి నిరంతరం జిల్లా మొత్తం అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరుగుతుంది.మఫ్టీ దుస్తులలో సంచారిస్తూ నేరాలు జరగడానికి అవకాశం ఉండే ప్రదేశాలలో ఏహెచ్టియూ, షీ టీం సిబ్బంది తిరుగుతుంటారని తెలిపారు. ఈ సంవత్సర కాలంలో షీ టీం, ఏహెచ్టియూ బృందాలు కలిసి జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్లలో 47కు పైగా కేసులు,47 పెట్టీ కేసులు(రెడ్ హ్యాండెడ్),92 అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ పరితోష్ పంకజ్ ఐపిఎస్, కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్, చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు, ఎస్బి ఇన్స్పెక్టర్స్ నాగరాజు,శ్రీనివాస్, 1టౌన్ సీఐ కరుణాకర్, 2టౌన్ సీఐ రమేష్, సైబర్ క్రైమ్స్ సీఐ జితేందర్, ఆర్ఐలు సుధాకర్, రవి, లాల్ బాబు, కృష్ణారావు షీ టీమ్స్ ఇంచార్జి ఇన్స్పెక్టర్ నాగరాజు రెడ్డి,ఆర్ఎస్సై రమాదేవి, ఇతర పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



# నేటితరం వైద్యులకు విజయేందర్ రావు ఆదర్శం

- విజయేందర్ రావు ఆశయాల సాధనకు కృషి చేయాలి
- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని
- ఐఎంఏ కొత్తగూడెం ఆధ్వర్యంలో డాక్టర్ విజేందర్ రావుకు ఘన నివాళి




కొత్తగూడెం, సెప్టెంబరు13(కెరటం ప్రతినిధి)

నేటితరం వైద్యులకు విజయేందర్ రావు ఆదర్శమని, ధనార్జనకు కాకుండా వైద్య వృత్తిని ప్రజా సేవగా మలుచుకున్న మహోన్నతవ్యక్తి అని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. పట్టణంలోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హాల్ నందు శుక్రవారం అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సంతాప, సంస్మరణ సభలో కూనంనేని మాట్లాడారు. నగరాలకు, పెద్ద పట్టణాలకే పరిమితమై వైద్య వృత్తిని వ్యాపారంగా మార్చుకుంటున్న పరిస్థితిలో అందుకు బిన్నంగా కొత్తగూడెం పట్టణంలో వైద్యశాలను ప్రారంభించి పట్టణ ప్రజలకే కాకుండా మారుమూల ఏజెన్సీ ప్రజలకు వైద్య సేవలు అందించి ప్రజా వైద్యుడిగా పేరుతెచ్చుకున్నారని కొనియాడారు. రోటరీ క్లబ్ భాద్యుడిగా విధులు నిర్వహించి పేదలకు విద్య, వైద్యం, గ్రామీణప్రతాల ప్రజలకు మౌలికవసతులు కల్పించారని అన్నారు. ప్రజాసేవకు అంకితమై పనిచేసేవారు అరుదుగా ఉంటారని అలాంటివారిలో విజయేందర్ రావు ప్రముఖుడని అన్నారు. అయన ఆశయాలకు ముందుకు తీసుకెళ్లేందుకు వైద్యులు, పట్టణ ప్రముఖులు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, పలువురు వైద్యులు డాక్టర్ బాబురావు, డాక్టర్ బి.ఎస్.రావు, మద్దెల శివకుమార్, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

# మణుగూరు వరద బాధితులకు అండగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్యవైశ్య మహాసభ





- రూ.5లక్షల విలువైన దుప్పట్లు, నిత్యావసర సరుకులతో కూడిన 300 కిట్లు పంపిణీ
- సంఘం జిల్లా అధ్యక్షుడు దారా రమేష్ ప్రత్యేక చొరవ
- హైదరాబాద్ జిల్లా కమిటీ, ఐఐఎంసి కళాశాల సౌజన్యంతో బాధితులకు అందజేత

కొత్తగూడెం, సెప్టెంబరు13(కెరటం ప్రతినిధి)

అనుకోని వరద మణుగూరు వాసులను ఎందరినో కట్టుబట్టలతో మిగిలేలా చేసింది. ఊహించని ఈ ఉపద్రవంతో మణుగూరు వాసులు ఎంతో మంది అనేక బాధలు పడ్డారు. వారికి చేయూతగా నిలిచేందుకు.. వారి కన్నీటిని తుడిచేందుకు ఆర్యవైశ్య మహాసభ ముందుకొచ్చింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు దారా రమేష్ ప్రత్యేక చొరవతో రాష్ట్ర అధ్యక్షుడు అమరవాది లక్ష్మినారాయణతో సంప్రదించి మణుగూరు వాసులకు సాయం చేయాలని తెలిపారు. రాష్ట్ర అధ్యక్షుడు అమరవాది లక్ష్మినారాయణ సూచనల మేరకు మణుగూరు వరద బాధితులను అదుకొనేందుకు హైదరాబాద్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ, ఐఐఎంసి కళాశాల వారి సౌజన్యంతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో రూ.5లక్షలు విలువైన దుప్పట్లు, నిత్యావసర సరుకులతో కూడిన 300కిట్లను అందజేశారు.

ఈ సందర్భంగా దారా రమేష్ మాట్లాడుతూ.. ఖమ్మం మున్నేరు కారణంగా ఎంతోమంది నిరాశ్రయులు అయ్యారని, మణుగూరులో వచ్చిన వరద కారణంగా ఎంతోమంది ఇబ్బందులు పడ్డారని, ఈ ఘటనలు ఎంతగానో కలచివేశాయన్నారు. వారికి అండగా నిలవాలన్న ఆకాంక్షతో ఆర్యవైశ్య మహాసభ మణుగూరు మండల అధ్యక్షులు చిత్తలూరి రమేష్, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు చిత్తలూరి ఉమతో పాటు పలువురు నాయకులు మణుగూరులో ఉన్న బాధితులను గుర్తించి వారి సమస్యలు తెలుసుకున్నారు. ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ కు మణుగూరు పరిస్థితి గురించి వివరించడం జరిగిందన్నారు. ఆయన సూచనల మేరకు ఆర్యవైశ్య మహాసభ హైదరాబాద్ జిల్లా కమిటీ ఐఐఎంసి కళాశాల సౌజన్యంతో మణుగూరు వరద బాధితులకు 300 కిట్లు నిత్యవసర సరుకులు అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం ఎంతో సంతోషాన్ని ఇచ్చింది అన్నారు. అనంతరం కొత్తగూడెం దారా ఫంక్షన్ హాల్లో హైదరాబాద్ నుండి వచ్చిన 60 మందికి ఆతిథ్యం ఇవ్వటం జరిగింది.

అనంతరం భద్రాద్రి కొత్తగూడెం ఆర్యవైశ్య మహాసభ కార్యాలయంలో హైదరాబాద్ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు షారాబు లక్ష్మిన్ గుప్తా, కురా రఘువీరా ఐఐఎంసి ప్రిన్సిపాల్, మ్యడం దయాకర్ గుప్తా ఐపిపి ,పాకల సత్యనారాయణని శాలవలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు దారా రమేష్, జిల్లా కోశాధికారి ఎలుగూరి నగేష్ కుమార్, రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కార్యవర్గ సభ్యులు పెండ్యాల విజయభాస్కరరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు దోసపాటి వెంకటేశ్వరరావు, కొత్తగూడెం పట్టణ అధ్యక్షులు దారా నగేష్, జిల్లా కోశాధికారి శీమాకుర్తి తాతా శ్రీనివాసరావు, మణుగూరు మండల అధ్యక్షులు చిత్తులూరి రమేష్, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు చిత్తులూరి ఉమ తదితరులు పాల్గొన్నారు.